లాటరీపెళ్ళాం

రచయిత.

మల్లాది లక్ష్మీనరసింహశాస్త్రిగారు.



పబ్లిషర్:

కందుల గోవిందం

జనరల్ బుక్ డిపో, రాజమండ్రి.

1945

 [వెల 0-8-0

సూచన.

ప్రపంచంలో ఎంతెంత పెద్దమనుష్యులూ కూడా ఇతరులకి ప్రతివిషయంలోనూ బుద్ధిచెప్పడం- తమకాడికొచ్చేసరికి తప్పుదారి తొక్కడం— అదికాస్తా బట్టబయలవడం— పదిమందీ నవ్వడం— నానా చికాకులూ రావడం, అలవాటయిపోయింది.

ఈనవలలో వేరువేరు కులాలవారిద్దరు అష్టకష్టాలుపడి— తుదకు లాటరీమూలకంగా కలుసుకొని పెళ్ళిచేసుకోవడం— ధనవంతుల ఇళ్ళల్లో జరిగే ప్రతీపనీ యింతే—

చదవండి—మీకే తెలుస్తుంది.

ఇట్లు

రచయిత.

శ్రీనివాసాప్రెస్, రాజమండ్రి. అక్టోబరు 1945—1000

౧

"రాములూ! మనమిట్లా యీబందిఖానాలోబడి యెంత కాలం మగ్గడం?"

"బాబూ! రెండేళ్ళశిక్షకే మీరింత యిసిగెత్తిపోయారు? మూడుగాదు— నాలుగ్గాదు— పదమూడేళ్లనుంచిందులోవున్న నాబోటి కేం చెప్పాలోగోవాలి?"

"పదమూడేళ్లే— చెప్పేవుగావు— ఇంకా యెన్నాళ్లుండేమిటి నీకీరాత—"

"దైవం రచ్చిస్తే యింకా రేళ్ళు చిల్లరేళ్ళదియ్యాలి!"

'ఆరేళ్ళచిల్లరే—ఇప్పటికే ఇట్లాఅయిపోయావు- అప్పటికేమో!

"నామాటెట్లాగైనా ఇసారంలేదు బాబూ! నాకసలు బయటికెళ్ళాలనేలేదు. కాని మారాజులు మీమాటే నాకెట్లాగోవుంది'

"ఏం జేస్తాంరా! కర్మఫలంరా—'

"కర్మఫలమేంటి బాబయ్యా, రాత-గీటు అనండి"

"ఏదేనాఒకటేగాని మనమిద్దరం యీజైలులో కలిసి రెండేళ్ళ నుంచుంటున్నాం- నువ్వొక్కమాటైనా విచారపడినట్టు కనపడదే'

'ఇచారం ఎందుకు బాబయ్యా! లాభమేమిటి? ఎవరికోసం ఇసారించను."

'అదే నీసంగతేవిటో కనుక్కోవాలని యెప్పటికప్పుడే పరాకు పడుతున్నాను. నీకీ శిక్షెందుకు పడ్డదీ అసలు?

"అదో పెద్దగొడవ బాబూ! చెప్పడం మొదలెడితే మీరూ కట్టలేరు.

"ఊకట్టడానికేమి— ఏదో ఊసిపోవద్దూ!"

"మీకంతా యివాలనుంచీ చెప్తాను బాబయ్యా! వినండి"

"చెప్పు త్వరగా!"

అని రామచంద్రరావంటే రాముడు అన్నప్పుడి తోడిపైదీతో యిల్లా అంటున్నాడు.

నాది గోదావరిజిల్లాలో పెనుమంట్ర అనే పల్లెటూరు. అక్కడే పుట్టాను. చిన్నప్పుడే తల్లిదండ్రులుపోయారు. మేనమామయింట్లో వుండేవాణ్ణి. అతడు కుటుంబీకుడు. పనువేద అయినప్పటికీ నన్ను దయతోనే చూచేవాడు. మాఅత్తకూడా నన్ను దయగానే చూచేది. నేనుకూడా కొంచెం కష్టపడేవాణ్ణి. పడవల రేవులో బస్తాలమోసే వాడు మామావ. రోజుకు అర్ధరూపాయి డబ్బు వచ్చేది. దానితోనే కాలక్షేపం. నేనావూరిలో బడిలోకెళ్లేవాణ్ణి. అయిదుక్లాసులు చదివాను. తెక్కాడ్ క్లాసు చదివాను. ఆవూరిలో ఓ రాజుగారు గొప్పడబ్బున్నాయన వున్నాడు. ఆయనకొడుకూ నేనూ ఒకే తరగతి చదివేవాళ్ళము. మాయిద్దరికీ నేస్తం కుదిరింది. అప్పుడప్పుడా రింటికూడా వెళ్లేవాణ్ణి. నోరు తియ్యబడుతుండేదా రింటిలో. ఆ రాజుల బ్బాయి నాకు తన తాలూకు పాతబడిపోయిన లాగులు చొక్కాలు యిచ్చేవారు. తండ్రిగారుకూడా పండుగలకీ, పబ్బాలకీ ఏమయినా యిచ్చేవారు. పేనంతేలోకే అనుర్కాణ్లో యింకా చదువులేకపోవడంచేత- నేనుకూడా కష్టపడితేనేగాని యిల్లు గడవదనే కారణంచేత చదువుమానేసి మామావతో బస్తాలమోత కెళ్లేవాడిని. ఆ పడవల దగ్గిర యజమాని ఉత్తరాలు చదివే గుమాస్తారాకపోతే నన్ను ఉత్తరాలు చదవమన్నాడు. గణగణచదివాను. ఓ అబ్బాయీ! నీకీబస్తాలమోత కర్మమేమిటీ! రోజూబత్తికర్చిచ్చి 12 రూపాయలిస్తాం పడవమీదుండరాదా అని అడిగాడు. మామావతో చెప్పాలన్నాను. ఆయన మామావని పిలిపించి చెప్పాడు. అప్పటినించే నేను పడవమీద గుమాస్తానయ్యాను. బత్తికర్చిస్తారు. కాబట్టి జీతము మిగిలేది. అది మామావచేతిలో పోసేవాణ్ణి. అదీ

గాక పడవలో బోలెడన్ని గింజా—కాయా—పళ్లూ మొదలైన సరు
కులు దొరుకుతూండేవి. ఇవన్నీ ఇంటికి తీసికెళ్ళేవాణ్ణి. మామా వ
అత్త సంతోషించేవారు.

ఇంతట్లోకే పదిపదిహేనలమీద తొనిఖీగుమాస్తాగా వుండే అతను
చచ్చిపోయాడు. వాట్లో పన్నుండమన్నారు. పాతిక రూపాయాల
జీతం పైగా చెయిచాపైే రోజుకో రూపాయి డబ్బులు దొరికేవి. నా
కప్పు డిరువదేళ్ళు దాటాయి, ఓనాడో సదరమీనచకేంగు చెయ్య
డానికెళ్ళాను. ఓరాజులమ్మాయి గదిలోవుంది, ఆఅమ్మాయినిచూడ్డం
తోటే నాకెళ్ళు గేలుమన్నాయి. ఆమెను బలవంతంచేశాను. ఒప్పు
కోలేదు. అపడుకూడా వెళ్ళి కుమ్మక్కుచేసి ఆమెదిగవలసిన చోటింకా
చాలా దూరంవుండగానే అర్ధరాత్రివేళ ఒకనిజనస్థలంలో దింపాను.
నేనుకూడా దిగాను. ఆమె ముందూ నేను వెనకా నడుస్తున్నాము
కొంతదూరంవెళ్ళింతర్వాతఆమె కనుమానంతోచి ఆగిపోయింది. నడవ
మన్నాను. నడలలేను. చుట్టుపక్క లక్కడా జనంలేరు. సందడిలేదు.
అక్కడో పాక్కనుపిస్తే బలవంతాన అక్కడకులాక్కెళ్లాను. ఆమెను
చెఱపడానికి యత్నంచేశాను. ఆమెనాతో పెనుగులాడింది. జేబులో
వుండేచాకుతీసి నాకోరిక తీర్చలేదని కిందపడేసి పీక కోసేశాను.
అక్కణ్నుంచి పరుగుచ్చుకున్నాను. ఆమెతో పెనుగులాడేప్పుడు నా
జేబులోవున్న కాకితాలు కొన్ని అక్కడపడ్డాయి. నేచూసుకోలేదు.
తిన్నగా నిడదోలొచ్చి రైలెక్కి కాకినాడొచ్చాను. ఉప్పుటేటిఒడ్డున
కూర్చుని ఆలోచిస్తున్నాను. ఈసంగతి యెవరికెల్లా తెలుస్తుందని నా
వూహ. అక్కడే యేదేనా పని సంపాయించుగుందామని తిరుగు
తున్నాను. ఓనాడోకొట్టుమీదకూర్చుండగా పోలీసువాడు నన్ను
చుట్టుముట్టారు. ఏవేవో అడిగారు. తలాతోకాలేకుండా సమాధా
నాలు చెప్పాను గాని లాభంలేకపోయింది. నన్ను ఠానాలో
వుంచారు కేసుపెట్టారు. నేను నేరంచేసినట్టువప్పుకొని పశ్చాత్తాపము

తెలిపాను అధికార్లకు. అంచేత ఉరిశిక్ష వేయడం తగ్గించి యిలా శిక్ష వేశారు. ఇందులో అప్పటినుంచీ మగ్గుతున్నాను. నాకీజైలుజీవితం అలవాటయిపోయింది. బయటకు పోతేమాత్రం నాకెవరున్నారు. ఇక్కడే సుఖంగావుంది. ఇక్కడేవుంటాను బాబయ్యా, మీసంగతే నాకేం పాలిపోవడంలేదు.

అని చెప్పడం ముగించేటప్పటికి జైలువార్డరొచ్చి తలుపు తీసి వాళ్ళిద్దర్నీ బయటకు తీసికెళ్ళాడు. కాలకృత్యాలు తీర్చుకున్నతర్వాత పనిచేయించడానికి తీసుకెళ్ళి రాములికి గానుగులాగడం పురమాయించాడు వార్డరు. రామచంద్రరాజు పులిమీసాలు— మెలికెలు తిరిగినదండలూ, ముఖవర్చస్సూ— దర్జాచూసి కాబోలు పూలమొక్కలికి బోదెలు చెయ్యమన్నాడు.

రామచంద్రరాజు రెండుపూలమొక్కలికి బోదెలు చేసేటప్పటికి ఒళ్ళంతా చెమట పట్టింది. చేతులన్నీ పొక్కులెక్కాయి. ముఖమంతా కందిపోయి కందగడ్డలా అయింది. రాజుకాకష్టపుపని చెయ్యడంవల్ల దాహమయింది. దాహమైతే వార్డర్ని అడగాలి వాడు వెంట వస్తూంటే ఏభయి గజాలదూరంలోవున్న నూతి దగ్గరకెళ్ళి నీళ్లుతాగాలి. రాజు వార్డర్ని అడిగీ అడగడంతోటే—— నూతిదగ్గరకెళ్లీ నీళ్లుతాగి జాగ్రత్తగా అయిదునిమిషాలలో రమ్మని ఆర్డరేసి వార్డరతనివేపు ఒకకన్ను వేసివుంచి చూస్తూ యివతల యితర ఖైదీలను పని చెయ్యండని గదమాయిస్తున్నాడు. రాజు నూద్దగ్గరికెళ్ళి నీళ్లుతాగి తిరిగి వార్డరుదగ్గరికెళ్లి నుంచున్నాడు అతనికి రాజంటే మంచివాడని నమ్మకం కలిగింది.

ఆవేళకు పనిచేయవలసిన టయమైపోయింది. ఖైదీల నందరిని మామూలుగా తిండిపెట్టి కొట్టులోకితోల్తున్నారు. రాములూ రాజూ కూడా లోపలికెళ్లారు, వార్డరు పైనతాళంవేసి వెళ్లిపోయాడు.

అనంతరం రాజూ—రాములూ— తిరిగీ ఒకరిగొడవ వొకరు వెళ్ళబోసుకోవడం మొదలు పెట్టారు.

"బాబయ్యా! మీకింకా యెన్నాళ్ళుం దీ జైలు శిక్ష?"

"ఉండకేం- ఇంకా మూడు సంవత్సరాలుంది"

"మూడు సంవత్సరాలే- రెండు పూలమొక్కలికి నోచాలుతవ్వే టప్పటికే అలసిపోయ్యారు. ముందెల్లా గడుపుతారూ!"

"అదే నాకూ దుర్గగా వుంది! నువ్వింకులో వుండబట్టి కాని లేక పోతే నేనీపాటికే గయ్యాళ్ళోట్టి వుందును."

"నేనుండి మీకు చేసిం దేమైనా వుందికనకనా? జోగీజోగీ రాసు కుంటే బూడిద రాలినట్టుంది మనపని.

"నువ్వు కాస్త మంచివాడవు కాబట్టి చల్లని మాటలు చెప్పి నా విచారాన్ని తగ్గిస్తున్నావు"

"మాటలతో ప్రయోజనం యేమిటి? ఏదేనా ఉపకారము చేసి ధైర్యం చిక్కబట్టి మీ చెఱ వదిలించాలని నాకు బోలెడూహుంది."

ఇందులోంచి పారిపోయి బయటపడితే మాత్రం బ్రతికిబట్ట కట్టినట్టా. మళ్లీ తీసుకొచ్చి యింతకన్నా అగాధంలో పడేస్తారు.

"అలాగనకండి. నా యెరికె వెంతమందో. మళ్ళీ ఆళ్లంతా యిక్కడకొచ్చారా?"

దానికెంతో ధైర్యం ఉండాలి, సాహసం కావాలి. ఇంతకీ యుక్తి యుక్తమైన ఉపాయం దొరకాలి.

పట్టుపడితే ఉపాయం దొరకదూ! మీరందుకు ఊఁ అంటే నేనెంత తంటాలేనా పడతా"

"నువ్వేమిటో చెప్తున్నావుగాని నాకు పిరిగ్గానే ఉంది.

ఇప్పుడలాగే ఉంటుంది, ఆవలికెళ్లిపోగానే మీసాల్దీసేసి జుట్టు కత్తిరింపేయించి క్రాపు చేయించండి, దర్జాగా సూట్లు బూట్లు వేయండి ఇంక వీళ్లేమి చేస్తారు,

'అంతేనంట్రా వా?'

అంటూరా రాజు. రాములు బోధన మంచిదిల్లాగే కనిపిస్తోంది సాహసం చెయ్యాలి. వీడు మనమీద కనికారం చూపుతున్నాడా? ఇంకా అగాధంలోకి తోస్తాడా? అబ్బే— వాడికేం లాభముంది దాని వల్ల— మంచిహృదయంకలవాడు కాబట్టి దోవచూపిస్తున్నాడు— అని [illegible] చేస్తూంటే రాములు—

"[illegible]బయ్యా! ఆలోచిస్తున్నారు."

"[illegible] చిప్పెట్టి [illegible]" అని.

'[illegible]! [illegible], [illegible] [illegible] [illegible]— [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]?—

'[illegible]? [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]— [illegible] [illegible] [illegible] ఇలా [illegible] లెట్టాడు,

రాములూ! [illegible] [illegible]? [illegible] [illegible] [illegible]—మాది గోదావరి [illegible] [illegible]— [illegible] [illegible] మేము [illegible]— [illegible]— [illegible] రాజులం-[illegible]— [illegible] [illegible], [illegible] చిన్న [illegible]వుంది, [illegible] [illegible] మంత్రిరాజులంతా మాబంధువులే.

[illegible] బాబయ్యా- [illegible] [illegible] [illegible] [illegible]-చిన్నప్పుడోసారిమాచిన్న రాజుగారితో [illegible] గాపకం వుందండి— అబ్బా—ఆప్రభువులకా [illegible]— చెప్పండి బాబయ్యా—

[illegible] మళ్లీ 'రామచంద్రిరాజు—[illegible] [illegible]

నన్నా— సంగీతమన్నా—సాములన్నా—పాటలన్నా— పదాలన్నా—
ఎంతో ఇష్టం. మా వూరికో పదిమంది అన్ని జాతులవాళ్ళూ కలసి నా
టకపు కంపెనీ పోగొచ్చింది. చిన్నవూరైనా అ. తాకలవాళ్లే—
ఆసంగతి తెలిసి యిక్కడేనన్నా పదిరాళ్లు దొరుకుతాయని వచ్చా
మటకాపోలు— మాటప్పగారిని మాకాగుఘుంటు ఆయన తమ్ము
న్ని మాటకున్నాము—నా దగ్గరకొచ్చి సంగతంతా చెప్పుకున్నారు—
నాకు తోచిన సహాయం చేస్తానన్నాను. అలాకాదు—ఒక్క నా
టకం మీ మేడగొమ్మతిహాలులో ఆడించండి— మీఆడవాళ్ళుగూడా
చూస్తారన్నారు— సరేనని అన్ని హంగులూ యేర్పాటు చేయిం
చాను— సారంగధర నాటకం ఆడారు— ఆడంగులుగూడా మేడల
మీదినుండి నాటకం చూసేటట్టు యేర్పాటుచేయించాను—వాళ్లం
దరికి ఒక—భోజనాలు— కాఫీలు— ఉపమాలు— అన్నీ— పురమా
యించాను. నాటకం గొప్పగా ఆడేశారు— ఎన్ని నాటకాలేనా
ఆడిద్దామన్నంత ఆవేశం— సంతోషం కలిగింది వూళ్లో పెద్దలకీ—
పిన్నలకీ కూడా. సారంగధరలో—చిత్రాంగి వేషం వేసిన బ్రా
హ్మణ కుర్రాడు— తల్చుకుంటే శరీరం పొంగిపోతుంది— సారంగ
ధరుడేసినవాడు సాతానికులస్థుట్ట— ఏమి విచారం వెళ్లిపోశాడను
కున్నావు? ఆ నాటకానికి నూటపదహార్లు కట్టమిచ్చాను. పైగా
చిత్రాంగి వేషంవేసిన వాడికో పెద్దబనారసుచీర— సారంగధరపాత్ర
ధారుడికో— వేస్టుసిల్కుకోటు— కొన్ని దుస్తులూ కుట్టించాను.
చిత్రాంగేసిన బ్రాహ్మణ కుర్రాడు మహా అందగాడు— పాట
గాడు— గొప్పయేక్టును— పెద్ద ఏక్టరనాలి— అతడు మా మేడ
మీదే ఒక— నెలమీద పదిహేనురోజులనుంచి అక్కడే వుంటు
న్నారు. 7, 8, నాటకాలాడారు. ఇంకా ఆడమంటున్నారు వూరు
లోవారు. అప్పటి కన్ని ఖర్చులూపోను, వెయ్యి రూపాయలు కూడ
బెట్టుకొన్నారు

ఇల్లావుంటుండగా, ఆబ్రాహ్మణకుర్రాడు రూపసి: విద్యావంతుడు, గొప్పనటకుడు కావటంచేత సూర్యరశ్మికూడా ఒకప్పు డెరగని ఆడాళ్లుకూడా అతన్ని చూడ్డాని కెగపడేవారు. ఇహ వీధులంట తిరిగే వాళ్ల మాట చెప్పాలా? ఆరాత్రి సావిత్రి నాటకం ఏర్పాటుచేశాం యితర ప్రదేశములనుంచికూడా ఇసకేస్తే రాలకుండా జనంవచ్చారు. నాటకమారంభమయింది. బ్రాహ్మలబ్బాయి సావిత్రి వేషంవేశాడు. అతను ఈవేళ నాగదిలోనే వేషం వేసుకుంటానని చెప్పాడుట. నాటకమారంభించి సావిత్రివేషంకోసం ఎంతసేపో ఎదురుచూచారు. అతనిగదికెళ్లి పిలిచారు. లోపల గడియ వేసుంది. ఓగంట మొర్రెత్తినా తలుపు తియ్యలేదు. ఆసంగతి నాకప్పుడు తెలిసి నేనే గదిదగ్గరకొచ్చి గట్టిగా పిలిచాను. జవాబు లేదు. బలవంతాన తలుపులు విడగొట్టించి లోపలకెళ్లేసరికి—ఆగదిలో యిద్దరాడవాళ్ళున్నారు. నేను తెల్లపోయాను. అంతకన్నా తెల్లబోయారు వాళ్లిద్దరూ?

'వాళ్ళిద్దరూ ఒకేవేషం, ఒకేమోస్తరుచీర— ఒకేమోస్తరు జాకెట్టే ఇద్దరికీ మొఖాన రంగుంది. అందులో ఆబ్రాహ్మణు లబ్బాయి యెవరో, రెండోవాడెవరో తెలవలేదు— ఏమయ్యా, గంట నుంచీ నీకోసం కొట్టుకుంటుంటే రావేం అన్నాను.

ఒస్తున్నాను పదండి,

'ఆరెండో మనిషి ఎవరు'

"——————"

'మాట్లాడ వేం'

"మీఅన్నయగారి'

'ఉ—చెప్పు"

'అమ్మాయి'

'ఇక్కడికెందుకొచ్చింది?"

"ఏ. ఏ. ఏ. మో—"

'నసక్క, సరిగా చెప్పు,

ఏంచెప్పనండీ"

"అలా తెల్లపోతావేం"

"ఇప్పుడే వచ్చారండి?"

"ఎందుకోసం అంటే'

"నాకోసం'

అనేసరికి వెంటనే అంతా నాకర్థమైంది. నాకుకోపంఆగలేదు. ఆమెమీదకళ్లెర్రజేసి అవతలికిపొమ్మన్నాను. అప్రక్క నేవున్న గుణుపు లకర్రతీసికొని రెండుదెబ్బలు బర్రిమీదకొట్టాను. తల ఎన్ని చెక్క లయిందో నాకు తెలియదు. గది అంతా రక్తకొల్లు. నాశరీరమంతా రక్తమయం జనం మేడమీదకొచ్చి యీదృశ్యం చూచి హాలో మంటూ విధిసిబడ్డారు. నేను పోయి నాగదిలో పడుకున్నాను. నాటకంలేదు. ఒల్లకాడులేదు. జనమంతా వెళ్లిపోయారు గాభోలు, తెల్లారేసరకి ఊరంతా గప్పుమంది. నేనుమాత్రం తెల్లవారగట్ల లేచి మాస్టేరుపోయాను. మాఅన్నగారీసంగతివిని పోలీసువారి సాయంమీద చావుబ్రతుకుల్లోవున్న ఆకురాణ్ణి మాస్టేరాసుపత్రికి పంపారుట. ఆమధ్యాహ్నం 2 గంటలకి పోలీసులు నన్ను పట్టుకొని అరదండాలేశారు? కేసుపెట్టారు. నేనుకొట్టినట్టు వొప్పుకున్నాను. ఇదీశిక్ష. తరువాత ఏంజరిగిందో నాకు తెలియదు.

'బాబయ్యా! చటాలున ఎందుకొప్పుకున్నారు'

"లేకపోతే కీనివల్ల చాలామంది చిక్కుపడతారు!"

"చాలామందంటే మీయింట్లోవారా? పైవారా'

"పైవారెందుకు? మాయింట్లోవారే,

"ఆరికెందుకండీ"

'మాయింట్లో జరిగిందికాబట్టి''

"అదా బాబూ''

అంటూ రాములేదో ఆలోచించడం మొదలెట్టాడు.

'రాములూ! నువ్వేదో పరధ్యాన్నంగా ఉన్నావు''

'పరధ్యాన్నంలేదు. మీగురించినధ్యాన్నమే!'

మిమ్మన్నిందులోంచి బయటికి నెట్టెయ్యడమెల్లాగాఅని శేష నాయన తిన్నింటికి వానాలు లెక్కెట్టాడే అని,

'నువ్వేదో పన్నాగం పన్నగలవాడివే అయినాఅదెలా పరిణమిస్తుందో అనినాభయం,

'నేనెంతచదువుకోని మూరుకుణ్ణాయినానాకు జ్ఞానం—బుర్రా వుంది బాబూ? మీ కెందుకు నేజెప్పినట్టు చెయ్యండి. నాఆలోచనసాగనివ్వండి. నిద్దరొస్తుంది. పడుకోండి. శేషబెల్లుండి మిమ్మల్ని తప్పించకపోతే నా పేరా రాములా?''

అని ఆక్షైదీలిద్దరూ తమకష్టసుఖాలు నెళ్ళబోసుకుంటూంటే జైలుగంట 12 కొట్టింది. రాజు నిద్దరకుపడ్డాడు. రాము లాలోచనలో పడ్డాడు.

౨

"నువ్వు దాన్ని నాకగుపించకుండా ఎక్కడ దాచిపెట్టావు!

మీరలా కన్నబిడ్డమీద కోపంచెయ్యడం భావ్యముగాదు,

"కోపంచెయ్యడం భావ్యంకాదంటున్నావా యింకా!,

'అవునండీ? దానితప్పయినా మనం కడుపులో పెట్టుకోకపోతేయెలాగు?'

'కడుపులో పెట్టుకోవాలా! అదెప్పటికీ సాగదు. కత్తిడయి తేసరికి పారేస్తాను. ఏడుతరాలనుంచి మనయింటావంటాలేని కళంకం-అప్రతిష్ఠ తెచ్చినవానిని—

"నిజమే? మీరనేది అబద్ధం కాదనను. అయినా మనం కొంచం శాంతపడి ఉండాలి"

'నువ్విల్లాటిమాటలు చెప్పకు. కాస్తాకూస్తా అప్రతిష్టా— లోకము కోడయి కూస్తూందే'

'అవునండీ? అలాగని కడుపునపుట్టిన బిడ్డను పదహారేళ్లు ముద్దుగా పెంచి యేదో చిన్నతప్పుచేసిందని పీక తెగ్గోస్తామా?'

'ఇల్లాటితప్పు చిన్నదా? క్షమింపరానితప్పు. శాంతపడి ఊరుకోడం నావల్లగాదు'

'దానిపీక కోసేస్తే అప్రతిష్ట- కళంకం మాసిపోతుందా?'

"కొంతవరకు"

'దానికి నామనసొప్పడంలేదు'

'నువ్వుకూడా దాంతోకూడా"

'కానివ్వండి. మీచేతులో చావుకంటె నాక్కావలసిందేముంది

"నువ్వింక నేమీ అడ్డుమాటలు చెప్పక' దాన్ని నాయెదుటకు తీసుకురా?'

'తీసుగొస్తాలెండి కొంచెం కోపం తమాయించుగోండి'

'ఈకోపం దానికంఠం కోసేస్తేగాని తగ్గదు."

"నామాట యీవిషయంలో కొంచం వినరా?,

"సుతరామూ వినను"

'అల్లాగైతే మాయిద్దర్నీ నరికెయ్యండి?"

"దానికెంతమాత్రం వెనుదియ్యను'

'మీరు కోపధారిమనుష్యులని దాన్ని మాఅమ్మగారింటికి పంపేశాను.'

'అయితే అక్కడికే వెడతాను'

'అని లేవబోతూంటే సుబ్బరాజును భార్య నరసయ్యమ్మ రెండుకాళ్ళూ పట్టుకొని వదలక నామాట కొంచం వినిపించుకోండి. బిడ్డను రక్షించండి. అబద్ధమాడాను. అది యిక్కడేవుంది. ఇప్పుడే మీయెదటికి తీసుగొస్తాను.

"తొందరగా చెయ్యాలాపని'

'ఎంతమాత్రం కనికారం చూపరన్నమాట కన్నబిడ్డపట్ల'

'ఎంతమాత్రం చూపేది లేదు'

'ఇల్లాంటివి ప్రపంచంలో ఎన్ని చూస్తున్నాం ఎన్నివింటు న్నాం. అందరూ యిలాగే చేస్తున్నారా!'

'నేనెరిగినంతవఱకు నావంశంలో ఇల్లాడిదెక్కడాలేదు. ఎవరో పరువుమాలినవారు లేదో చేశారంటే నేనుకూడా అలాచెయ్యనా?

'ఏదో కొంచం దాన్నిభయపెట్టి బుద్ధిచెప్పి యెవడికోకట్ట బెట్టి దానింటికిదాన్ని పంపాలిగాని ఇంతఅఘాయిత్యమా?'

'దాన్నెవడైనా కులంతక్కువవాడు పెళ్ళాడాలి. అందుకు నామనసొప్పదు.'

'అలాకాదండీ! పొరపాటుచేత ఏదోగడ్డితిన్నాను. నాన్న గారికోపం తగ్గింపజెయ్యమని కంటికీమంటికీ ఏకధారగా ఏడుస్తోంది.

అలానా! పాపం చిన్నపిల్లా— చితకపిల్లా— పదహేడేళ్ళు దగ్గిర పడ్డాయి.

'చిన్నపిల్లలయితే యీవ్యవహారమే అసలురాదుగా'

'ఇంతకీ నువ్వుదాన్ని నాయెదటికి తీసుగొస్తావా! తీసుకురావా!

'మీమాటకెప్పుడేనా అడుగుదాటానా? నాకు మీరభయ హస్తమిస్తే యిప్పుడే తీసికొస్తాను!

'ఏమని యివ్వాలి?,

'దాని ప్రాణం తీసెయ్యాలని,'

'నువ్వెలాగయినా నాకోసం తగ్గించజేయ చూస్తున్నావుగాని యది తగ్గేదికాదు,'

'తగ్గించుకోవాలి యత్నించి,'

'అయితే చేకొంతగోడీ యివన్నీ విడిచిపెట్టిపోవాల్సిందే. కుడిభుజంవంటి తమ్ముడా సినిమాలంతా జైలులో బడ్డాడు. నువ్వా అదీ మీ ఇష్టం వచ్చినట్లు ఏడవండి! నేనెక్కడికో పోతాను'

'అదేమిటండీ! ఇదిమరీ బాగుంది. ఆపసికూన చేసిన తప్పుకోసము మీరీజమీందారీని, సంసారాన్ని— విడిచిపెట్టి వెళ్ళిపోతారా?,'

'అంతకన్న నాకింకోదారి కనిపించడంలేదు—,'

ఏదేనా ఓదారితొక్కి సవరాయించుకోవాలిగాని యింత 'ఘోరం చేస్తారంటే యెట్లా!,'

'ఈవిషయంలో నామనోనిశ్చయం విను. అదేనావుండాలి కొంపలో నేనేనా వుండాలి.,'

'అయితే దాన్ని ఏంజేస్తారో చెయ్యండి. ఇప్పుడే మీదగ్గరికి తీసుకొస్తాను—'

అని సరసయ్యమ్మ కూతుర్ని తీసుకురావడానికి కెళ్ళింది. సుబ్బరాజు కుర్చీఅంచుమీద మెడవాల్చి, ఇప్పుడు నేను చెయ్యవలసినదేమిటీ? మనస్సంతాకలిగిపోయివుంది. పదహారేండ్లు పెంచిన బిడ్డనుకత్తితో నరికి నావంశానికొచ్చిన కళంకాన్ని తుడిచివేయనా! లేక బ్రహ్మతో చెప్పకుండా బ్రహ్మాండమైన యీసంసారాన్ని విడిచి వెడలిపోనా ? బిడ్డను చంపితే కళంకంపోతుందా? నేను దేశాంతరంపోతే అప్రతిష్ట నావెంబడి వస్తుందా— ఈ రెంటివల్లా లాభము కనుపించడము లేదు. అసలు మాతమ్ముడేపరిస్థితుల్లో వారల నిద్దర్ని చూచి ఆయబ్బాయి బురిపి పగలగొట్టేడో తెలియదు, అది కనుక్కోవడానికి

అవకాశమే దిక్కులేదు. ఏది మొగ్గావున్నా చేసినతప్పు కనుక్కో-కుండా కన్న కూతురు నిండుప్రాణాల్ని నిలువునా చేతులో తీసెయ్యడం భావ్యమా? నేను పొరబడుతున్నాను. తనసంత తప్పుంటే తీసెయ్యడమే సందేహించకూడదు. ఏమైనా పిల్లతో ఒక్కసారి మాట్లాడి ఆ మోసం చెప్పుతుందో చూడాలి. అప్పుడు నిర్ధారణ చేస్తాను.

అని ఆలోచిస్తూన్న సమయంలో తండ్రియెదుటకు కూతుర్ని సరసమ్మ తీసుకొచ్చింది కూతురు ఆపాదమస్తకం వణికిపోతూ తల్లిచాటున నిలబడుతోంది. అప్పుడు సరసమ్మ ఆలోచనాసముద్రంలో మునిగియున్న భర్తనులేపి—

,అమ్మాయి ఇదుగోనండి,

,ఇలా నాయెదుటకు రమ్మను,

,ఇలావచ్చి నుంచోతల్లి! భయంలేదు,

అన్న తల్లిమాట వినగానే కూతురు రెండడుగులు ముందుకొచ్చి సంకోచంతో తండ్రికెదురుగా నిలబడింది.

తండ్రి కుర్చీమీద- తల్లి తనకి మధ్యగా వున్నారు.

,ఇప్పుడు నిన్ను నాయెదుటికి పిలిపించిందెందుకో తెలుసా?,

,తెలియదండి,

,మరి నీకేం తెలుసును! ఎక్కడెక్కడుంచో నున్ని అడుక్కుని నాల్గురాళ్లు పట్టుకుపోవడానికొచ్చిన పరాయి మొగాడితో సరసాలు సాగించడం తెలుసా!,

,అలాటివేమీ చెయ్యలేదండి,

,అబద్ధమాడతావేం! లోకమంతా ఏమనుకుంటుందో యెరుగుదువా!,

,అనుకుంటుందండి, లోకం గుడ్డిది. కాస్తుంటే గంపంత చేస్తుంది—,

'అసలాకాస్తా యెందుకురావాలి''

'తెలివితక్కువవల్ల,

'తెలివితక్కువా— వొళ్ళుపొగరా!''

" మొకటి దేనండీ,

"ఛీ! దుర్మార్గురాలా! నిర్భయంగా— సిగ్గులేకుండా— సమాధానం చెప్తున్నావ్'

"తండ్రిమెదట సిగ్గెందుకండీ!'

'ఒకచోట సిగ్గున్నదాన్నైతే యిల్లాంటిదానికి సిద్ధపడతానా?

'ఏమీ తప్పుపని చెయ్యలేదండి,

"ఏమీ తప్పుపని చెయ్యకపోతే బాబయ్య అలాచేస్తాడా!''

"చిన్న బాబయ్య ఏమీకనుక్కోకుండా ఘోరంచేసారండి

'చేసినవా డెల్లాగూచేశాడు. ఆశాస్తి నీకూడా చెయ్యవలసింది'

హాయిగా వుంటానండీ నాకు'

"తప్పుడు పన్లు చెయ్యమన్నావా!''

'తగినంత తప్పుమాపి చెయ్యండి. చావుకు జంకడంలేదు. అనవసరంగా అపవాదుమీదబడి, నామూలాన్ని ఆత్మీహ్యాలబ్బాయి చావుకు సిద్ధమయ్యాడే అని విచారిస్తున్నాను.

"అతనికోసం యింకా విచారిస్తున్నావా.

"నిజమేనండి. ఇంకా ముందుకూడావిచారించవలసియుంటుంది.

ఇంకా అతనిగొడవ వదిలిపెట్టలేదన్నమాట'

'లేదండి. అతనిని ప్రేమించాను.'

'వింటూన్నావా ఆసమాధానం—నన్ను శాంతింపమని—అమ్మాయిని రక్షింపమని నీవు అఘోరిస్తున్నావు. ఇంకా యిది ఆతోత్ర నే వుంది—

అని సుబ్బరాజు భార్యతోఅన్నాడు. నేను మందలిస్తాను లెండి ముందు జరుగబోయ్యే వ్యవహారం చూడండి అందామె.

'నువ్వేమో పెరటితోవనున్నావు- అదివీధిత్రోవనేవుంది.

"దానికేం తెలుసండీ- నేనుచెప్పినట్టు త్వరగాచేస్తే అన్నీ చక్కబడతాయి.

"దేశమంతా ఇప్పటికే పాకిపోయింది. దీన్ని చేసుకునేవాడెవడూ?"

"మీరు మనస్సు స్థిమితపఱచుకోండి'

"మనస్సెలా స్థిమితపడుతుంది? నువ్వన్ని విధాలా నాకడ్డం వొస్తున్నావు'

"అడ్డంలేదు-గిడ్డంలేదు—కడుపుతీసి—అంతే'

నువ్వొక్కమాటూరుకో! ఆనాడసలు జరిగినయదార్థం కనుక్కోవాలి"

"లక్ష్మయ్యమ్మా! నువ్వు ప్రమాణంగా జరిగిన సంగతంతా బాబయ్యగారితో చెప్పువారు నిన్ను క్షమిస్తారు'

అని తల్లి అనడంతో కన్నులవెంట కారేనీరు తుడుచుకుంటూ లక్ష్మయ్యమ్మయిలా చెప్పడం మొదలెట్టింది—

ఆరామబ్రహ్మమనే శాస్త్రిమ్మలబ్బాయి. సారంగధరనాటకంలో చిత్రాంగి వేషం వేసిననాటినుంచీ నామనస్సతని మీదనిలిచిపోయింది. అతనికాసంగతేమీ తెలియదు. మఱినాలుగురోజులు దాటిపోయిన తర్వాత నేనతన్ని కలుసుకొని మాట్లాడాలని మేడకింద తచ్చాడాను. అతడెందుకో కిందకిదిగివస్తూ నన్నుచూచి పైకెళ్ళిపోయాడు. నేనే మనదాసీ చిన్నమ్మచేత పెద్దరాజుగారమ్మాయి తమతో మాట్లాడడానికివచ్చిందని కబురంపించాను. నాతో ఆమె మాటాడటమేమిటీ తప్పువారి వసతోల్ల కెళ్ళమను నాకు బయటపనుంది వెళ్ళాలనిఅన్నా

డు. నేను సరే ; వెళ్ళిపోయారని కబురంపి చిన్నమ్మ నవకలపొ మ్మన్నాను. ఆయన మేడదిగి వచ్చేసరికి క్రింద అడ్డంగానిలబడ్డాను.

"నేను వీధిలోకి వెళ్లాలి. లోపలికి వెళ్ళండీ'అన్నాను.

"మీతో మాట్లాడవచ్చాను. పదినిమిషాలాగండన్నాను. అతడు భయపడి మొహానికి రంగుపూసుకొని పదిరాళ్లు సంపాయించుకుందామని వచ్చిన యీబీద బ్రాహ్మడితో అంతఃపుర కాంతలైన మీరు మాటాడరావడం భావ్యమాఅని వెళ్ళబోయాడు! అయితే నేను మీచితాంగి వేషంచూచింతర్వాత మనస్సంతా మీమీదనిలిచింది సన్మానరించండన్నాను. అదిచాలాతప్పండి. ఎవరేనాచూస్తేనాకూ మీకూగూడా మాటొస్తుందని భయపడితే' మీకేం భయంలేదు. నేను సర్వమూ నిశ్చయపరచుకున్నాను. ఈమాటు వేషంవేసుగునేటప్పుడు నన్ను మీగదిలోకి రానియ్యండన్నాను! సరేనని వెళ్ళిపోయాడు.

నాటకంనాటిరాత్రి 8 గంటలకు అతడు వేషంవేసుకునేగదిలోకి నాఅంతట నేనై చొరబడ్డాను నన్ను వెళ్ళిపోవలసిందని యెంతేనా బ్రతిమాలాడు. నే నంగీకరింప తలుపులు లోపలికివేసి అతని వేషరచనని, అతనిఅందాన్ని చూస్తూ కొంతసేపయింతర్వాత—

'సిగ్గుపడతావెందుకూ? ఇంతజరిగిసదానికి సిగ్గేమిటి! చెప్పు,

'చెప్పడానికేముంది. అతన్ని బలవంతంచేశాను. నన్నుకాళ్లు పట్టుకొని బ్రతిమాలాడవతల కెళ్ళిపొమ్మని. దీన్నిబట్టినే తన్నెంతగా ప్రేమిస్తున్నానో యోచించండి—

'తగలబడినట్టేవుంది. నీప్రేమ,

'ఎలాగేనా వుండనివ్వండి. అదేసమయంలోనే చిన్న బాబయ్యగారు బలవంతాన తలుపులు తెరిపించి పినుగులాడుతోన్న మమ్మల్ని చూచి నిర్ఘాంతపోయి— నన్నాతలికి పంపమ్మని ఆనిరపరాధిని రక్తితో చావమోదారు. మీకు కన్నకూతురుమీద దయవుంటె నాకోరిక తీర్చండి.

అని కంటతడిబెట్టింది.

'నువ్వూ వెంటనే అవతలికిపో! నాకళ్ళంబడకు నిన్నెవడికో ఒకడి కంటగట్టి నాయింటోనుంచవతలకి గెంటేస్తేగాని నాకు నిద్దరట్టదు.

అని తల్లీకూతుళ్లను గదమాయించాడు సుబ్బరాజు.

తల్లీకూతుళ్ళు బ్రతుకు జీవుడా అవతలికి పోయారు.

తర్వాత సుబ్బరాజుగారొంటిగాకూర్చుని— ఈసంగతే నిజమైతే నాతమ్ముడు నిరపరాధిని బాధించినట్టే అనుకోవాలి ఇవ్వుడింతకీ నాకర్తవ్యమేమిటీ? కన్నకూతురు కోరికతీర్చనా? ఎలాతీర్చను! అదెప్పటికీ సరిపడదు. రాచాడికూతురు బ్రాహ్మడిపెళ్ళాం అని మొదలెడతారుప్రజలు. ఒక్కపిల్లగదా అని గారాబంగా చూస్తూ పద్దెనిమిదేండ్లు దాటేదాకా ఉంచడం నాదేతప్పు, తొందరగా వివాహప్రయత్నం చెయ్యాలంటూ వీధిలోకి వెళ్ళిపోయాడు.

3

'రామ రామ శ్రీరామా రామా రామా రఘురామా!

అని పాడుకుంటూ రెండురోజులనుంచి వీధివెంబడి తిరుగుతున్నాడీతడు. గుప్పెడు గింజలేద్దామంటే జోలిలేదు. పట్టెడన్నం పెడతామంటే అవ్వానే ఎత్తడు. అమక్కు తినేవాడనుకోవడానికెంతమాత్రం వీలుకనిపించదు. ఆశరీరచ్ఛాయ విశాలనేత్రాలు, ఆ అజానుబాహువులు. విశాలవక్షస్థలము అయినింటివాడని నిశ్చయపరుస్తున్నా

యి. తిండిలేదూ తిప్పలూలేదూ రెండురోజులనుంచి, అయినా నీర సంగా కనుపించడు. ఇతన్నిచూస్తె నాకెందుకో జాలేస్తోంది. బాగా పరకాయించిచూస్తె మామరిదిగారు జ్ఞాపకమొస్తున్నారు. ఎంతపొర పాటు. ఇంకా మూడేండ్లుకఠినసరకం అనుభవించవలసిన మఱదిగా రిక్కడికెల్లా వస్తారు? ఆయన్ని లేపి చెబుదామా! వూరికెళ్ళి ఆయా సపడొచ్చి నిద్రపోతున్నారు. లేపనా!''

అని సంశయిస్తూనే నరసయ్యమ్మ పెనిమిటి సుబ్బరాజునులేపి ఏమండీ! ఇతడెవరో బిచ్చగాడిగా కనిపిస్తో మనయింటి సమీపాన్నే కీర్తనలు పాడుతూ తిరుగుతున్నాడు.

“మనకేం యిబ్బంది''

“అలాకాదు. నాకేదో చిత్రంగా కనుపిస్తోంది. మీరొక్క మాటు చూడండీ,

“నీకన్నీ చిత్రంగానే కనిపిస్తాయి. చచ్చిచచ్చి వొచ్చాను. సంబంధమెక్కడా కుదరలేదు''

‘నేనెందుకోసం చెప్పానో ఒక్కమాటు చూడండీ, నాకు మరిదిగారేమోనని సందేహంగా వుంది’

“నీమొహం. మనకంత అదృష్టంకూడానా,

“ఏమయినా మీరల్లావెళ్లి సంగతేమిటో కనుక్కోండి ఎల్లా చూస్తున్నాడో మేడవేపు.

అని నొక్కినొక్కి చెవుతూంటే భార్యమాట తీసెయ్యలేక సుబ్బరాజుగారు మేడదిగి వీధిలోకొచ్చారు. ఆబిచ్చగానివేషంలో వున్నాడతడు మరీ దగ్గరగావచ్చి పాడుతున్నాడు.

“మీరెవరండీ!''

“నేనొక గొప్పవాణ్ణి, తమకు సోదరునివంటివాణ్ణి’

‘మీరిలా తిండీతిప్పలులేక ఉపవాసాలతో పాడుతూ వీధంట తిరుగుతారేం’

"తిండిలేకపోవడం- తిప్పలురావడం మొదలెట్టిమూడేళ్లయింది!

"మీజన్మస్థలం ఎక్కడ?"

'ఇక్కడే అనుకోండి"

'అన్నీ అకటా వికటంగా, చెప్తారేం?"

'నన్ను మీసోదరునివంటివాన్ని- పెద్దలు మీరు గౌరవంగా అండీ అంటారెందుకు! నా బ్రతుకే ఇప్పుడకటా వికటంగావుంది"

'ఇప్పుడిలావుంటే ఇదివరకు చాలాబాగావుండేదన్నమాట

"నేనూ ఏడాదికి ముప్ఫయివేలాదాయంవచ్చే జమీందారికి తమ్ముణ్ణండి"

"మీ పేరడుగవచ్చునా!,

'నన్ను— రామచంద్రయ్య అంటారండీ. నన్ను మీరింకా "మీరు—మీరు" అంటున్నారు.

ఆసంగతి చెవులబడడంతోటే సుబ్బరాజుగారికి తనతమ్ముడా అనేఅనుమానంతోచి యెగాదిగా చూచి, భోజనంచేసిఎన్నాళ్ళయింది

'ఎన్నాళ్లేవిటి. కొన్ని మాసాలయింది.

భోజనంచేస్తావా?"

'మీరు కనిపించిందగ్గర్నుంచీ ఆకలేస్తోనేవుంది"

"లోపలకురా"

అని ఓగదిలోకి తీసికెళ్ళి విస్తరితో అన్నంవగైరాలువడ్డింప జేసారు సుబ్బరాజుగారు. రామచంద్రయ్య భోజనంచేస్తూ— ఓమారు గదినలుపక్కలా కలియజూచి, సుబ్బరాజుగారి మొహంకేసిచూచి- తలదించుకొని— వెక్కివెక్కి ఏడవడం మొదలెట్టాడు. అదిచూచిన సుబ్బరాజుగారు—

"అల్లా ఏడుస్తావెందుకూ?

"ఇల్లాటిగతి పట్టిందని,

అంటూ నెత్తిమీది చింకిపాగా తీసి కింద పెట్టాడు. వెంటనే సుబ్బరాజుగారు 'తమ్ముడూ! ఎలావొచ్చావురా- అని కౌగలించుకున్నారు. రామచంద్రయ్య గదితలుపులు దగ్గరగా నొక్కి—

"దిగ్గరగా మాట్లాడకండి! జైల్లోంచి తప్పించుకొచ్చాను'

'ఎల్లాగా''

'నేనున్న జైలుగదిలోనే రాములనే పెనుమంట్రి కాపురస్తుడు హూనీ కేసులో 20 ఏళ్ళు శిక్షింపబడి ఉన్నాడు. మాయిద్దరికీ నేస్తం కుదిరింది. వాడో పన్నాగం పన్ని జైలువార్డర్ని మోసంచేసి నాకిలా తోవచూపించాడు అంటూ ఏడ్చాడు. అన్నగారుకూడా ఏడ్చాడు.

'అన్నయ్యగారూ! ఈసంగతింట్లో తెలియనియ్యకండి. మళ్లీ నాపని మొదటికొస్తుంది. ఇక్కడొక్క క్షణం నేనుండడానికి వీల్లేదు.

'ఈఒక్కరాత్రి వుండిపో! నీభార్య కంటికీ మంటికీ ఏకధారగా ఏడుస్తూ కుమిలిపోయి నువ్వెప్పుడొస్తావని రోజులు గడుపుతూంది.'

'కానివ్వండి. ఆ సుఖం చూడలేను. బయటపడ్డానా ఆజన్మాంతం యింతే. దైవం రక్షిస్తే మనం కలుసుకోకపోము. ఇప్పుడొకందుకిలా మారువేషంతో వచ్చాను.

'నీకోరికేమిటో చెప్పు. వెంటనే తీరుస్తాను.'

'ఏమీలేదు. నాకేమైనా డబ్బివ్వండి. ఎక్కడికేనా దూరంగా పోయి యేదో కాలక్షేపం చేస్తాను'

"నీకు కావలసినంత తీసికెళ్ళు!

'మీదగ్గిర నిలవడబ్బెంతుంది?,

పిల్లకి పెళ్ళిచేద్దామని 20 వేలూ— పొలంకొందామని 20 వేలు నిలవుంచాను'

'యేభై వేలూ నాకివ్వండి. నేనీరాత్రే వెళ్ళిపోవాలి'

'ఈరాత్రి కుండిపోదూ!''

"నాక్కసం కోరితే ఆకోరిక్కోరకండి"

"అయితే వెళ్ళిపోవలసిందేనా?,

"అహా! గోలచెయ్యకండి"

"మూటలన్నీ యిదివరకే కట్టింది"

"ఏదో చెప్పి నమ్మబెట్టండి. గోలయిందంటే నాకర్మంకాలుతుంది.

"డబ్బు పట్టుకొస్తానుండు,

అని సుబ్బరాజుగారు ఇనప్పెట్టె తెరిచి బ్రహ్మికి తెలియకుండా రాముల్నికి 50 వేలు సంచిలో మూటకట్టిచ్చి ఓమారు కౌగలించుకొని జేబుమనేడ్చి అర్థరాత్రివేళ ఊరుచివరదాకా సాగనంపి యింటికొచ్చేసారు.

సరసయ్యమ్మ భర్తయినప్పెట్టి తియ్యడం- పట్టుకెళ్ళడం అంతా చూస్తూనేవుంది. భర్తరావడంతోనే ఏమిటండీ ఇదంతా.

అని అడిగింది.

"ఏమీలేదు పడుకోండా- అని గదమాయించి తానుకూడా మంచంమీద వాలాడు.



రాములిప్పటికి రామచంద్రరాజును జైల్లోనుంచి తప్పించి మూడుమాసాలయింది. అప్పటినుంచీ జైలువార్డర్లతన్ని చాలబాధ పెడుతున్నారు. ఇతడే రాజును తప్పించాడని వాళ్ల అనుమానము పాపం రాజంటే ఏదో పూసిపోయేది. ఇప్పుడు మూడేళ్ళ కిందట మాదిరిగానే ఆగదికి ఒంటరిగా డయ్యాడు.

రాములుకి పరోపకారమంటే ఇష్టం- రాజును తప్పించిన తన తెలివికి తానే ఆశ్చర్యపడ్డాడు.

అంత తెలివిగా తోడి ఖైదీని తప్పించిన నేనుమాత్రం బయట పడలేనా అని నిరంతరం ఆలోచనలో మునిగి తేల్తున్నాడు.

రాజునైతే తమాషాగా తప్పించానుగాని నాకేదీ దారిదొరకడంలేదు వార్డర్లంతా నన్ను అనుమానిస్తున్నారు. రాజును తప్పించడానికి మంచి ఉపాయం దొరికింది. కానిజైలంతా తలకిందులైపోయింటావేళ. మంచినీళ్ళ కెళ్ళడాని కడగనున్నాను. వార్డరడగి అడగడంతోటే ఒప్పుకొని అతనివైపో కన్నేసి వుంచాడు. అది గమనిస్తూ నేను రాత్రి ఏర్పాటుచేసుకున్న మాదిరిగా రాజు నూతిలో చేద బయటికి తియ్యడంలోటే యిక్కడో కైదీని కొట్టాను. మమ్మల్ని విడిపించడానికి కొచ్చాము చాటునున్న మాదగ్గరికి వార్డరు. ఆ వార్డర్లంతా పరుగెత్తారు. అతడు మాయ మయ్యాడు—ఈ సమయంలోనే రాజు నేను సరిచేసిపెట్టిన జైలుగోడదాటిపోయాడు. ఇకెక్కడికో పోతాడు. పాపమీబందిఖానాలో కొచ్చింతర్వాత సుకుమారిగాబట్టి కృశించి పోయాడు. నేను కూడా ఎప్పుడో దాటియ్యాలి. అంటూ రాములా కటకటాల గదిలో ఆలోచనాసముద్రంలోపడి కొట్టుకుంటూ కళ్ళుమూశాడు.

౪

'ఏమండీ! నన్ను నిచ్చిన ఫొటోలకు డబ్బిప్పిస్తారా?

"అంత తొందరేమిటీ—నువ్వు చెప్పిందానికి రెండురోజులాలస్యం చేశావు"

"దానికినేనేం చెయ్యనండి—ఆపటాలుకట్టేకొట్టువాడు దగాచేసి ఆలస్యం చేసిన దానికి నేనా బాధ్యుణ్ణి,

"అదంతా నాకు తెలియదు—ఎల్లుండిగాని నీడబ్బివ్వను"

"తమరలా సెలవిస్తేనాకు పొట్టగడిచే దెట్లా?"

నీకేమోయి— బొమ్మలురాసినందుకు— పెయింటు చేసినందుకు కావలసినంత వచ్చొస్తుంది.

'కొన్నింటిలో పెట్టబడే రాదండి'

"కారణ మేమిటి?"

"రాయిరాయిమని చంపుకుతింటారు. తరువాత డబ్బిచ్చేటప్పుడు దిగ్గోతలు"

'అలా ఎవరు చేస్తున్నారోయి,

ఎక్కువుంటారండి. ముక్కుతీరు బాగాలేదని ఒకరు—నడుము వొంపు సచ్చలేదని యింకొకరు—ఆపాదాలకు పెయింటుచేసినది లక్క రంగుకి రాలేదేమంటారు వేరొకరు.

'అలా నేనేమీ తగ్గించనులే! ఖచ్చితంగా ఎల్లుండివేళకే రా ఇచ్చేస్తాను' —

'తమదయ— నేనిక్కడినుంచి ఏదేనా సుందరి మంచివూరుకు పోవాలి—'

"ఏం—ఇక్కడ ప్రొఫిట్ బులుగా లేదా?"

'ఏదో వుందండి; అరువుపెడితే రాదండి. అయినా వూరు పాతబడిపోయింది. ఆర్డర్సుచాలా తక్కువండి. పైగా రేపురా మాపురా అంటారండి.

'ఇక్కడ చాలాకాలంనుంచున్నట్టున్నావే'

"అప్పుడప్పుడే—సంవత్సరంన్నర దాటిందండి,

'అసలు మీ దేవూరు,"

'ఏదో పేరులేని వూరులెండి'

'ఇక్కడికెల్లావచ్చావు"

మధ్య కొంతకాలమిక్కడ హాస్పత్రిలో వున్నానండి

'ఎందువల్ల'

"అదో పెద్దగాథండి. ఇక్కడే ఓవగ్గిరవూళ్లో నాటకాలాడుతూంటే ఓరాజులమ్మాయి నన్ను ప్రేమించిందండి. ఆమెనాతో చెప్పకుండానే నాగదిలో జొరబడి తలుపులేసి బలవంతపెట్టిందండీ, ఆసంగతినామె తండ్రి కళ్లారాచూచి నాతలబద్దలకొట్టాడండీ"

'ఓహో! కొణితివాడ జమీందారు సుబ్బరాజుగారి తాలూకా"

"వారమ్మాయేనండి'

'ఆహా! అంతా తెలిసింది,

'రేపీవేళకి రా నీడబ్బిస్తా"

"కొంతేనా యివ్వండి'

'అసలు నీబిల్లెంత'

'పద్ధెనిమిది రూపాయలండి"

'బాగా హెచ్చుచేశావే బిల్లు"

'దమ్మిడీమిగలదండి'

'నీకుటుంబ మెంతమంది?

'ఒక్కణ్నేనండి'

'బొమ్మలురాస్తావు— ఫొటోలుదీస్తావు— చాలా ఆదాయం వొస్తుంది. ఇదంతా ఒక్కడికే చాలదా?'

"ఈమధ్య అయిదారుమాసాలు హాస్పత్రిలో వున్నందున చాలా అప్పయింది. ఆబాకీలు తీర్మానం చేసుకుంటూన్నందున చాలటం లేదండి.'

"హాస్పత్రిలో కెందుకుచేరావు? జబ్బులా"

కాదండి. అదంతా ఓపెద్దగాథండి చెప్పానుగా కొంత'

"రేప్పిదే వేళకొస్తే యిచ్చేస్తాను".

'శలవు"

అంటూ స్టూడియోగదిలోంచి యివతలకొచ్చే చిత్రకారుడు ఫొటోగ్రాఫరు అయిన రామబ్రహ్మానికి అతని స్నేహితుడొకడెదురై

'ఏమోయ్! నీకోసం ఎంత వెతికినా కనుపించవే!'

"తొందరపనేమయినావుందా! నాతో"

'నాపనేంగాదు నీపనే"

"ఏమిటది?"

'ఇక్కడొద్దు నీబసకుపోయి మాటాడుకుందాం"

అనిఆయిద్దరుస్నేహితులు రామబ్రహ్మంబస చేరుకున్నారు. చాపమీద చెరోవైపుసకూర్చున్న అనంతరం స్నేహితుడైన జయరామారావు తనజేబులోంచో కాకితంతీసి రామబ్రహ్మానికందించాడు అతడాకాకితంతీసికొని లోపలేచదువుకొని సర్గాంతపోతున్నాడు. జయరామారావు రామబ్రహ్మం—

'అల్లా తెల్లపోతావేమి"

"తెల్లపోక నేనీవిషయంలో చేసదేమిటి!"

'లోగడనాకు దీన్నిగురించి ప్రస్తావనకొంత చెప్పావుజ్ఞాపకముందా?'

'చెప్పినట్లేజ్ఞాపకం,

'నాకు చెప్పినంతవఱకు నీకుసుముఖంగానేవుంది,

'ఏమో! నాక్కొంతమమకారం—ఆశా యిదివరకుండేవిగాని—ఓసారి చావుతప్పి కన్నులొట్టోఘు మళ్ళీ అందులోవేళ్ళెట్టనా?'

'అలాటిభయం నీకుండడం సహజమేగాని నేనుచెప్పేదివిను,

"ఊకట్టడానికేం. కానియ్యి,

'అలాగనకు, నీకాపిల్లమీద మోజుల్లదా లేద్దా!'

'లేకపోవడమేమిటి? అల్లాంటిరూపవతి—ధనికురాలు. తనంత దావస్తుందంటే ఎవడొద్దంట్టాడు?'

'ఆమాత్రముంది, గదా!'

'ఉండడానికేమి! ఆమెకు నామీద వెనుకటి మమకారము వుండద్దా!'

"నేనొక్క సంగతి తెలిసింది నువ్వామాటన్నావు" "నేనీమధ్య ఆవూరిలో వారం రోజులున్నాను. నావేనిచూచేసరికి చాలా వరకు దీన్ని గురించి కూపీ తీశాను!"

'నానిమిత్తం చాలా శ్రమపడ్డావన్నమాట"

"శ్రమేముందిలే. కాస్త గట్టి ప్రయత్నము అంతే. అప్పుడే రాచ కార్యంగనక"

"చాలా గొప్ప వ్యవహారమేలే,

'ఇప్పుడంత గొప్ప గా లేదు'

"ఏంచేత?"

'నేనంతా తెలుసుకున్నాను. ఆమె పేరు లక్ష్మయ్యమ్మ. తండ్రి పేరు సుబ్బరాజు. తల్లి పేరు నరసయ్యమ్మ తండ్రి రెండుజిల్లాలు వెదికాడు అల్లుడుకోసం. ఏదో కొంతమంది చేసుకోడానికి సిద్ధపడే వాళ్ళున్నారుట. కాని ఆపిల్ల ససేమిరా— నాకా రామబ్రహ్మమనే బ్రాహ్మలబ్బాయి తప్ప యితరుణ్ణి పెళ్లాడనని పట్టుబట్టి కూర్చుందట. ఆఖరికి తండ్రి యెన్నివిధాల తల చితకొట్టుకొని పిల్లనీ పెళ్ళాన్ని కొట్టి తాను దేశాంతరం పోతానని ప్రయాణం కట్టాడట. బంధువులలో పెద్దలు కొందరు కలుగజేసికొన్ని యుక్తిపన్ని మన రాజుల్లో స్వయంవరముందిగద్దా! తెలుగుజిల్లాలలోని క్షత్రియ కుటుంబాలలోని పెండ్లికాని రాజపుత్రులనందరిని పిలిపించి ఆమె యిష్టమువచ్చినవాణ్ని చేసుకునేటట్టుగా తండ్రికూతుళ్ళిద్దరినీ వప్పించారట. అంచేత నీవిప్పుడేదో విధంగా మారువేషంతో ఆమెను కలుసుకొస్తే ఆమె యేదోఆలోచన చెపుతుంది—అన్నాడు జయరామారావు,

దాంతో ఆశ చెలరేగింది రామబ్రహ్మానికి నీసహాయం కావా

లిందుల్లో అన్నావు స్నేహితుణ్ణి నీకటువంటి ఛాన్సులు తగులు తోంటే నేనందుకేం జెయ్యమన్నా చేస్తాను. అని మిత్రుడంటే—

అయితే రేపుసాయంకాలంలోపున యిక్కడిబాకీలు వడు క్కొని యివ్వవలసినవాళ్లకిచ్చేసి యిక్కణ్ణించి మకాం నింపాదిగా కొనితివాడ కెత్తిపిద్దాం అనంటే రామబ్రహ్మం.

ఒక్కటోరకంగావుంది. కార్యం సానుకూలమయ్యేదాకా నేను నీవెంటనుంటాను. ఎల్లుండిఉదయం కలుస్తాను నేను. నువ్వేమీ అశ్రద్ధచెయ్యకె నీప్రయత్నంలో నువ్వుండు—అనిచెప్పి జయరాం వెళ్లి పోయాడు.

X

'కృష్ణా! ఇవ్వేళసిదిరా ఛాన్సు,

'ఏంఛాన్సురా! నిన్న 6 వేలిచ్చాను. మొన్న 4 వేలిచ్చాను. ఇవ్వేళ 12 వేలులాగాను. ఎంత రెండువేలేగా?'

'అయితేం—రేపుకూడా ఛాన్సునీకే తగలకూడదా?

'ఆసంగతెవడు చెప్పగలడు? దేవుడుగూడా చెప్పలేడు!

'సరేగాని రాజుకెంతిచ్చావు?'' .

"వంద''

'వందెందుకూ?'

'ఏమో—పూర్వంలాగాకాదు ఇప్పుడు పెట్లు పెంచాను చందాయివ్వాలి,

అని నౌకరు రామయ్యచేత కబురంపాడు?

'వెంటనే యిచ్చేశాను,

"అందరూ అలా ఋష్టున్నారా!"

'నేనేమీ అడగలేదు'

"ఏడీనిర్బంధం చాలా అధికంగా వుంది"

"ఏంజేస్తాం వచ్చినాన్నమంపేసి మీద కూడా చూస్తాడు!"

"వాడికి బోలెడంత ఖుష్బైతే-"

'పంఘుర్బుంచి, ప్రేమా— పిల్లలా— జెట్టాలా—ఎటొచ్చీ కొత్తగావచ్చిన నౌకరు, దాసీది, యిల్లుద్ది. ఇదేగా! రోజుకు గెలిచినా గెలువకపోయినా రోపల కాలెట్టాబుడే మనిషికి 10 పుచ్చుకుంటాడు. గెలిస్తే 100— అయిదోవంతుంటేది. ఇన్నాసు 20 వంతులు చేసాడన్నమాట.

"అయితేంగాని ఏర్పాట్లు మహాసుఖంగా వున్నాయోయి! దేనికీ గడప దాటక్కరలేదు— కానిశంకరం— ఏడీవిషయంలో నాకో అనుమాన ముందోయి.

"ఏమిటది—చెప్పు! కాస్త్రంత యిూతేడేనా దొరికితే ఏడీపని పన తీసేద్దాం'

'అదే దొరక్కుండా వుంది—ఇంత కలివిడిగా వుంటాడా గాంధిందులో—తిండితినేప్పుడుగాని, స్నానంవేళగాని, డ్రస్సు వేసుగున్నప్పుడుగానీ యెవణ్నీ చేరనివ్వడు—సరా, డబ్బు ఎక్కడిదోగాని పుష్కలంగా వుంది!

"అసలొచ్చేప్పుడు చాలా డబ్బు తెచ్చేడటే"

"అలాగా"

అని రామచంద్రియ్యా అనే పేరుతో విశాఖ పట్టణంలో జూదపు కంపెనీనడపే రామచంద్రిరాజును గురించి ఆకంపెనీలో పేకాటాడె పెరమనెంటు నెంబర్లయిన కృష్ణుడు, శంకరం, చెప్పుకుంటూ తలకిందులవుతారు.

రాజు అ[illegible]గారిదగ్గరనుంచి 50000 తెచ్చి ఈక్లబ్బు సాగిస్తున్నాడు. మంచికట్టుబాట్లు చెయ్యడంచేత రెండోకంటివాడికి తెలియకుండా పోలీసువాళ్ళ కండ్లలో కారంగొట్టి నడుపుతున్నాడు. అతనిదగ్గరికి ఎక్కణ్ణించొచ్చాడో సుమారు 35 ఏండ్ల వయస్సు కలవాడు నౌకరీగా ప్రవేశించాడు.

జూదమాడేవాళ్ళకి కాఫీలు, ఫలహారాలు, కిళ్లీలు, సిగరెట్లు పేకలు తేవడంవాడి. ఓనాడో నెంబరు రూపాయిచ్చి సారాపట్రామన్నాడు. నేను తేనంటే కొట్టబోయాడు. నౌకరు తిరగబడ్డాడు. అదీ రాజుకి తెలిసి నౌకర్ని మందలించాడు. అప్పటినుంచీ రాజు మాత్రం నౌకర్ని చాలా క్రౌర్యంగా చూస్తున్నాడు. అయిదారు మాసాలనుంచి రాజుదగ్గర పనిచేస్తున్నా నౌకరుకు రాజు అంతూ పొంతూ తెలియలేదు.

ఓనాడు నౌకరిని రాజు స్నానానికి నీళ్ళుతోడ పురమాయించాడు. తోడి యివతలకొచ్చాడు నౌకరు. రాజు స్నానం చేస్తున్నాడు. ఇంతలో అతనికోసం ఎవరో పెద్దమనిషివస్తే నౌకరు చటాలున స్నానాలగదితలుపు తెరచి లోపల కెళ్ళాడు. స్నానము చేసేరామచంద్రయ్యనిచూచి నౌకరు వెడలిన పనే మఱచిపోయి విస్తుపోతూనుంచున్నాడు. అప్పుడు రామచంద్రయ్య గబగబా ఒళ్ళంతా బట్టకప్పుకొని పళ్లుకొఱుకుతూ—

"రామిగా! నీకు బుద్ధుందాలేదా? స్నానాలగదిలోకి రావద్దని చెప్పలేదా!!

అని గద్దించాడు. రామిగాడు వణికిపోతూ తమకోసం యెవరో వచ్చారని చెప్పడానికొచ్చానన్నాడు.

పోగాడిదా, పోవేం.

అంట్లూ నీళ్ళబిందె రామిగాడిమీది కెత్తాడు. రామిగాడొక్క అంగలో ఇవతలపడి గోడచాటుకెళ్ళి—

'అబ్బా! ఎంతెత్తేడు. జయిలులోంచి నేయిడిపించగానే నా మచంద్రిరాజనే పేసుకుబదులు చంద్రియ్యని పేరెట్టుకొని యీ జూదప్రకంపెపి పెట్టాడు కామోసు. నేనే అనవాలట్టలేకపోయాను ఇంకోడు కనుక్కోగలడా! ఆచాతీ— అనుమాను— ఆ చెవికిందమచ్చ— నాకెలికే— నేను రాముల్నని పసిగట్టలేదు— అంటూ ఆలోచన చేస్తూ—ఒంటరిగాచూసి కదంతా యిప్పిచెప్పాలని— సమయంకోసం కనిపెట్టిచూస్తున్నాడు రామిగాడనే రాములు.

"జూదమూడేవాళ్ళంతా ఆరోజుమధ్యాహ్నం రాత్రింతా నిద్దరలేకపోవడంచేత కునికారు. రామచంద్రియ్య తనగదిలో ఏవో దస్తులెక్కలు చూచుకుంటున్నాను. రామిగాడు హఠాత్తుగా లోపల కెళ్ళి యెదుటనుంచున్నాడు.

"ఏమిరా— నీకెంతచెప్పుతూన్నా బుద్ధిలేదేం" అన్నాడు కళ్ళె ఱ్రజేస్తూ రాజు—

"బాబూ-కోప్పడకండి—మీకోసం పోలీసొచ్చారు"

"ఎప్పుడురా! తలుపేసెయ్యి—" అనడంతోటే రామిగాడు తలుపేసేసి— ఎంతకాలం నాకళ్ళల్లో కారంజల్లుతారు. మూడనాళ్ళ నించి ఓపికట్టాను రామచంద్రిరాజుగారూ-ఇప్పటికేనా నన్నుమీరు కానుకోలేకపోయారు జెయిలులోంచి మిమ్మల్నిడిపించిన రాముల్ని నేను—అనడంతోటే రాజు చేతులోదస్తుమూట కిందబడేసి రాముల్ని కౌగలించుకొని—

'కానలేకపోయానురా రాములూ! ఎల్లాతప్పించుగొచ్చావు"

"ఏజెప్పనండీ! మీరొచ్చింతర్వాత నేనాగదిలో ఏకాకినై పోయాను. ఏ తోయ్యాలేదు. ఆలోచించానాలోచించాను రాత్రి పూట కూడట్టుకొచ్చిన నాగదిలోకొచ్చినవార్డరు పీకనొక్కి— నోట్లో గుడ్డలుకుక్కి—ఆదిరీనూడబెరికి— నామొడలోబిళ్ళాడకట్టి— ఆదిరీనేను

కొని తలుపు తాళమేసి బయటకొచ్చి చాటుచాటుగా జెయిలుకాం పౌండు దాటీతలకొచ్చానండి. కాలినడకనిక్కడకొచ్చి మీదగ్గిర నౌకరీకుక్కదిరాను. పోలీసువాళ్ళొచ్చారనబద్ధమాడానండి. దేవుని దయవల్ల మనమిద్దరం కలుసుగున్నాం, నాప్రాణాలు కుదుటబడ్డాయంటే—

"రామచంద్రరాజు రాములూ! నువ్వింతటినుంచి నాకు నౌఖరివికావు. నాప్రాణదాతవు. నాతో సమానంగావుండు. ఇంకొకనౌకర్ని కుదురుస్తాను, పేకాడేవాళ్ళేవన్నా కొన్నాళ్ళు మాట్టాడకు మనిద్దర్ని గుర్తుపట్టడం బ్రహ్మకైనాతరముగాదు. దాని సమయం వచ్చినపుడు బయటపడదాం, నేచెప్తానన్నాడు.

నాటినుంచీ రాజూ రాములూ అన్నదమ్ములల్లేఉంటున్నారు

◆ ◆ ◆ ◆

"లక్ష్మయమ్మగారూ! మనూరు బొమ్మలాళ్ళొచ్చేవాళ్ళొచ్చారండి'

"ఏంబొమ్మలే"

"మనిషి నెల్లాగుంటే రంగుల్తో అల్లాగే చేస్తారుట బాబులు'

'ఎక్కడున్నారే! గీసినబొమ్మలున్నాయా"

"ఎగిరిపోతున్నాయి— ఉంటాయా! వీరబ్రహ్మం పెళ్ళాం బొమ్మరాయించాడు— నరసన్న చౌదరికి తనుంచుకున్న సానిబొమ్మ రాయించాడు, మునిసిబుగారు కూతురుబొమ్మ వదిరంగులలోగీయిస్తున్నారు. కరణంగారి కోడలెంతందంగా రాయించుగుందనుకున్నారు చూడకళ్ళుచాలవు. మీరుచూస్తే ఒదలుర్రి. రాములోరి సావిటకాడ పంచని దిగారు—

'మనకెల్లా కుదురుతుంది!"

"అమ్మగారితో చెప్పండి. మీబొమ్మ గీయించమని"

"నేనంటే అమ్మా—బాబయ్యా మండిపడుతున్నారు"

"ఎందుకనీ'

"ఎందుకనడుగుతావేంటే — అప్పుడు జరిగినపనికి"

"అదంతా మాసిపోయిందిగా— పెళ్ళికూతు రాతున్నారు గదూ!"

"ఏంపెళ్లిలేవే! రాజులబ్బాయిలంతా ఒస్తారట. అందులో ఓలబ్బాయి నేరుకోవాలిట"

"అల్లాజేస్తేనండి— నచ్చినోణ్ణేరుకోవచ్చు"

'మనకు నచ్చినమనిషి వేరుగావుంటే ఈరంతా మెందుకు!"

'ఆనాటకాలేసే బొమ్మలబ్బాయా?"

"ఔనే! ఇంకోడు నాకొద్దు"

'మరచిపోయానండి నామతికాలా! బొమ్మలుగీయడం— రంగులెయ్యడమేకాదండి— పొటొగ్రాఫులుకూడా తీస్తున్నారండి'

'అదికూడానా!'

'ఏంజెప్పమంటారు. గిరిజాలబుల్లోడు తీయించుకున్నాడు. సైరమ్మతీయించుకుంది. నాయుడుపెళ్ళాం దాంలో దిగింది తమాషా! ఇరగబడిపోతున్నారమ్మా జనం—ఖాళీలేదు.

'మనకల్లాటివేవీ తీయించుకునేయోగం లేదే!'

'అల్లాగ నూరుకుంటే యోగం ఉండనేవుండదు'

"ఏంచెయ్యమంటావు?'

"ఎలాగో తెలివుపయోగించి చేసుకోవాలి"

'నాకేమీ పాలుపోటంలేదే'

'నాకేమరి పట్టుగుందేమిటి!"

'ఏమైనా చెప్పడం మరచిపోయావా?'

'ఔనండి. ఆఫొటోగ్రాఫులుతీసే అబ్బాయిని చూచారంటే వదలరు! ఆడాళ్ళెగబడ్డారు'

"అంతేందగాడా?,

వయస్సెంత?'

'ముప్పయ్యుంటాయి'

"అయితే నాబొమ్మ గీయించుకోవాలంటే యెల్లాగ'.

"అరుగోనండి! ఈ ఈడంటే బొమ్మలు ఫొటోగ్రాఫులు పట్టుకొస్తున్నారు,'

"మాఅమ్మ నడుగుతాను. ఒప్పుకుంటుందో, ఒప్పుకోదో! అడగండీ! బాబయ్యగారు! అమ్మగోరు ఏవో వూసులాడుతున్నారు.

ఏవిటో వినిరా?

అని దాసి చిన్నమ్మను పంపించి తాను మేడమీదనుంచి వీధంట ఫొటో(గాపులు—చిత్తరువులు పట్టుగుని తిరిగే రామబ్రహ్మన్ని- జయరాముని చూసింది. అందులో లక్ష్మయ్యమ్మ రామబ్రహ్మం కేసి తదేకదీక్షగా చూస్తూ— ఎంతందగాడూ! నామనసును హరించి మాబాబయ్యచే నామూలాన్ని చావసిద్ధమైన బ్రాహ్మలబ్బాయి కాదుగదా? అంటూ మైమరచి అతనివేపె చూస్తూన్నది. ఆసమయంలో చిన్నమ్మొచ్చి—

ఆరు బాబయ్యగారితో మాటలాడుతున్నారండి. బాబయ్యగారారిపొటోగ్రాఫులూ, బొమ్మలూచూచి— పిలిచారు. అమ్మగారు లోనకెళ్ళిపొయ్యారు.

ఏంమాటలాడుతున్నారు.

నాకు బాగా తెలవదండి.

అని చెప్పడంతోటే లక్ష్మయమ్మ మేడదిగిక్రిందికి తల్లివద్దకెళ్ళింది. తల్లీకూతుర్లు ప్రక్కగావుండి వారిసంభాషణ వింటున్నారు; రఘురామారావు సుబ్బరాజుగారితో మాటలాడి ఫేమిలీఫొ

టోను తీయించుకోవడానికొప్పించాడు. ఇప్పుడే సీనరీ బాగుంది కా
నియ్యండన్నారు. మేడవెనుక గార్డెనులో ఫొటో తీయడాని కేర్పాటు
అయింది. సుబ్బరాజుగారి ఫేమిలీ అంతా అక్కడకు చేరింది. ఒక
గంటలో ఫొటో తీశారు. ఆసమయంలో లక్ష్మియమ్మ— రామ
బ్రహ్మం ఒకరొకరికి పోల్చుకున్నారు. ఏవేవో కళ్ళతోనే మాట్లాడు
కున్నారు.

మర్నాడు సాయంత్రం ఫొటోగ్రాఫు కాపీలు పట్టుకొచ్చా
డు జయరాము. డబ్బు తీసుకొని వెళ్ళిపోతూ దాసిచిన్నమ్మనుపరిచయం
చేసుకొని బసకు తీసికెళ్ళి సంగతంతా మాటలాడి—చిన్నమ్మను ఫొటో
ఊరికే తీస్తానని చెప్పి ఆమెద్వారా లక్ష్మియమ్మకో చీటీ పంపాడు.

అది చూచుకొని మళ్ళీమళ్ళీచదివి— 'గబగబాలోపలికెళ్ళి
మళ్ళీ చీటీ తెచ్చి చిన్నమ్మ కిచ్చి పంపించింది లక్ష్మియ్యమ్మ అందు
లో ఇల్లావుంది.

మీరువ్రాసినచీటీ చూసుకున్నాను. ఫొటోగ్రాఫులు
తీసేటప్పుడు నామనోనాథుణ్ని గుర్తించాను. నాకు స్వయంవరమనే
మిషపెట్టి పెండ్లిచెయ్యాడాని కేర్పాటయింది. నేను మీమిత్రుణ్ని
తప్ప యితరుని కన్నెత్తి చూడదల్చుకోలేదు. మీరుత్తరములో వ్రా
సినప్రకారంగా ఆవేళకు రాజపుత్రులతో కలసి మీస్నేహితుడితో
మీరుకూడా వచ్చారంటే. నేను బహిరంగంగా నానాథుణ్ని ఎన్ను
కుంటాను, లేకపోతే యీప్రాణం త్యజిస్తాను—అని ఉంది.

"మేం తప్పకుండా మీరువ్రాసిన తేదీనాటికి స్వయంవర తేదికి
సలంకరిస్తాము. గుర్తుపట్టే భాగ్యం మీది. మేం వొచ్చినపని నెరవేరింది
మేమిక్కడనుంచి వెళ్ళిపోతున్నాము. నామిత్రుడు మీకై
అల్లాడిపోతున్నాడని ఉత్తరం వ్రాసి చిన్నమఫోటోతో రాము

బ్రహ్మం ఫొటోగూడా కలిపి చిన్నమ్మ చేతికిచ్చి నడిపించి ఆవూరి నుంచి మకాం ఎత్తి కట్టేశారు ఫొటోగ్రాఫర్లు.

'జయరాం—ముందుపోగాం ఎలావేస్తావో,' అన్నాడు రామబ్రహ్మం.

'అపూ చీఅంతా నామీద పెట్టమన్నాడు జయరామ్.
ఇప్పుడు మనం తిన్నగా ఎక్కడికిపోదాం?
తినబోతూ రుచులెందుకూ? నావెంటరా?
నన్ను దోలోకాన్నించి స్వర్గాని కెత్తుతున్నావు?
అదే స్నేహితునిధర్మం?
నీలాంటి స్నేహితుడు నాకు వెయ్యిజన్మలెత్తినా దొరకడు!
నీకింతకీ నేను చేసిందేముంది?

ఇంతకన్నా ఏంగావాలి? ముక్కూ మొగం ఎరగని మనిద్దరికీ స్నేహము యీపల్లెటూళ్లో కలవడం—అదైనా రెండుమాసాలు నిండలేదు. నన్ను నీవు కేవలం సోదరుడికన్న ఎక్కువగ చూసావు. నేనడకుండానే నాకు నాలుగైదువందలు మళ్ళీవస్తుందారాదా అని చూడకుండా పెట్టుబడి పెట్టేవు. తుదకు నేను ఏపాపమెరుగకపోయి నా ఏలలనామణి వలపుమూలాన బుఱ్ఱబద్దలై చావసిద్ధమయ్యానో ఏఅందాలరాశిని పొందడానికేను తగనో— ఏకనకాంగి నన్నే దైవముగా భావించి యితరవర్ణస్తున్నాని ఎంచకుండా నాకై జననీ జనకులనుగూడ ఎదిరించి తనమనోరథమును దీర్చుకొన దీక్షపట్టి యున్నదో— ఆవనితామణిని పలుకష్టములుబడి నాకు గూర్చనున్నావు!

'నువ్వు నాకిప్పుడే కృతజ్ఞతావాక్యాలు చెప్పుతున్నావు! పనం తాపూర్తిగా అయింతర్వాత ఇంకా ఏంచెయ్యదలచుకున్నావో'

"నేను నీకేంచెయ్యగలను! అప్పుడైనా యింతే!'

'అంతేనా?'

'జయరామ్—నేను నపట్ల కృతజ్ఞతచూపిస్తున్నా ననుకుం టున్నావు. కాని నీపట్ల నేను కృతఘ్నుణ్నే అనాలి'

"కారణం'

"నామీద నింతగా అభిమానం చూపించే నిన్ను గురించి— నీపరిస్థితులు నీవంశాభివృద్ధి, చరిత్ర యింతవరకు కొంచమైనా తెలుసు కోయత్నించని మూర్ఖుణ్నయిన నేను కృతఘ్నుడనుకానా?

ఆవిషయంలో నేనూ కృతఘ్నుణ్నే"

'కాదు'

తప్పకుండాను. నిన్ను గురించి నేనుమాత్రం తెలుసుకున్నానా?

నన్నుగూర్చి కాస్తోకూస్తో నీకు తెలుసుకోడాని కవకాశ ముంది"

పొరబడుతున్నావు- నీవున్నచోటుకు నేను క్రొత్తగానే వచ్చా నని నీకు తెలియదు కాబోలు.

నీదావూరే అనుకుంటున్నాను.

కాదుగాని యిప్పుడాసంగతు లేవీ నన్నడగొద్దు— తర్వాత వాటంతటవే బయటపడతాయి.

"ఏం చెప్పడాని కిష్టంలేదా?

ఇప్పుడు వద్దన్నాగా.

నీదయ.

అనుకుంటూ మెల్లిగా నడుస్తూన్న ఆమిత్రులిద్దరూ నింపా దిగా పెనుగొండ చేరారు జయరాం రామబ్రహ్మాన్ని నేనొచ్చే వరకు యీసత్రంలోవుండు ఎప్పటికొచ్చినాసరే,

అని జయరాం అనడంతోనే రామబ్రహ్మానికి అతడెక్కడికో వెళ్ళిపోతాడని దిగులుపుట్టి—

జయరామ్? నిన్ను వదలి నేనుండలేను.

ఏలాగో ఓపికపట్టి ఉండు.

అంటూ జయరాం మాయమయ్యాడు.

3

జయరాం రామబ్రహ్మాన్ని విశాఖపట్టణం వచ్చి వేస్తే ప్రోనలో—

అమ్మో! నేనెంతదుర్మార్గుణ్ని. పాపాత్ముణ్ని. నాఅన్నకూతురి శీలాన్ని శంకించాను, ఆమె ప్రేమించిన యువకుడి బుర్రపగలగొట్టాను. కారాగారంలో రెండుయేండ్లు మగ్గాను. అందులోంచి పారిపొయ్యివచ్చాను. మారువేషంతో బ్రతుకుతున్నాను. నన్ను ప్రాణసమానంగా జూచుకునె భార్యకు, తనబిడ్డవలె ఆదరించే అన్నగారికి దూరమయ్యాను. ఇదేజన్మలో చేసుకున్న మహాపాపమో, బయటపడితే కొంపమునిగిపోతుంది. ఈరామబ్రహ్మాం ఎంత మంచివాడు. అందగాడు. నాఅన్నకూతురంటె ప్రాణాలువిడుస్తున్నాడు. ఆమె యితణ్నే గాని పెళ్ళాడనని పట్టుబట్టు కూర్చుంది, ఇందర్ని చిక్కుల్లో పడేసి నేను చిక్కులు పడటానికాకారణం నా తొందరపాటేకదా, రామబ్రహ్మాం నన్ను గుర్తుపట్టనేలేదు. నేను

చేసిన పాపంలో కొంతేనా పరిహారం గావాలంటే—నాఅన్నకూతు ర్ని రామబ్రహ్మానికి పెళ్ళిచెయ్యాలి. అందుకోసమే యితన్ని వెదికి పట్టుకొని స్నేహంచేశాను. రాముల్ని పంపి మాయింటిసమాచారం తెలుసుకొన్నాను. స్వయంగాకూడా చూచి యత్నించాను.

అనుకుంటూ నేవైజాగ్ చేరాడు. రాముల్ని కలిసాడు. ఇతన్ని చూడ్డంతోటే రాములు—

మనం బహిరంగంగా తిరగొచ్చు అనే శుభవర్తమానము చెప్పాడు. పంపి శేషం చెప్పమని రాజాదుర్గారావు అన్నాడు. ఏదో కారణం నాకు తెలవదుగాని ఖైదీల సందర్భ్ని గవర్నమెంటోరు వదిలేశారట. మనకి భయంలేదు. ఇప్పటికి మనకి మంచిరోజు లొచ్చాయి. అనంటే—

"ఇక్కడ వ్యవహారాలన్నీ తెముల్చుకొని మాఅన్నగారి కూతురిపెళ్ళికి మనంవెళ్ళాలి. పదిరోజులుంది. అంతా తీరుబాటుగా చెప్పుకుందాంగాని ఆటగాండ్రింతా హాజరవుతున్నారా? సాగు తున్నదా?

"ఏం సాగడమండీ! ఏదో? ఊళ్ళనిహారావద్దని చెప్పండి."
"చెప్పాస్తానుండు."

అంటూ రామచంద్రరాజు పేకాట హాల్లోకొచ్చి—రేపటి నుంచి ఓనెల్లాళ్ళు నే నూరికిపోతున్నాను. నేవచ్చేదాకా తలుపులు తెరవ్వు. మీరు రేపట్నుంచి నేవచ్చేదాకా రావద్దు అన్నాడు.
"ఏదేనా పెద్దప్రయాణమా?"

"ఆహా! నామిత్రులు చాలామంది కాశీ వెడుతున్నారు. నేనూ రాములుకూడా పోతున్నాం."

"ఓహూ! తీర్థయాత్రలమీదపడిందన్నమాట మీదృష్టి"

"అంతేగాని మన వ్యవహారాలన్నీ యిప్పుడే సైటుచేసు గోవాలి"

"కానివ్వండి"

అనటంతోటే రామచంద్రరాజు తనకెవ్వ రేమివ్వాలో చెప్పి పుచ్చుకున్నాడు. తనివ్వవలసిన వాళ్ళందరికీ యిచ్చేశాడు. అందరికీ గుడ్‌బై చెప్పాడు. వారుగూడా బిక్క మొహాలతో యింటికి దారిపట్టారు.

అనంతరం రాజు యింటియజమాని కివ్వవలసిందిచ్చేసి నేను యిల్లుకాళీచేస్తున్నాను రేపటితోనన్నాడు. అతడు బిక్కమొహం వేసి యేమండీ అని చేతులునలుపుకుంటూ 20 రూపాయలు తగ్గిస్తా నిక్కడే వుండండన్నాడు. ఇక యీవూరినుంచి వెళ్ళిపోతున్నాను. అనటంతోటే యింటియజమాని వెళ్ళిపోయాడు.

రాజు తర్వాత తనకి బ్యాంకుల్లోవున్న 80 వేలరూపాయిలు తెచ్చుకొని సామానంతా సర్దుకొని రాములుతో ఆనాటిరాత్రి రైలెక్కి నిడదోలొచ్చాడు. పడవమీద సామానుపడేసి పెనుగొండొచ్చి రామబ్రహ్మన్ని కలిసాడు.

రామబ్రహ్మం జయరాం అంటూనే వున్నాడింకారాజుని. రామిగాడు రాములయ్యాడు. జయరాం తననిజవృత్తాంతం రామబ్రహ్మనికెప్పుడు వెల్లడిచెయ్యనాలని ఆలోచిస్తున్నాడు. రాములితో ఆలోచించి తుదకు పెళ్ళివేళే వెల్లడిజేయ నిశ్చయించాడు.

జయరాం యెంతో కష్టపడి రామబ్రహ్మానికి రాజపుత్రుడి వేషం వేయించాడు. కోణేటివాడ స్వయంవరసమయానికి చేరదలచి బయలుదేరారు. రాముడు తనస్వగ్రామం పెనుమంట్ర చూడాలని ఆదుర్దా పడుతున్నాడు. మావా అత్తా యేమయ్యారో! ఉంటే సన్మానవాలు పడతారా? ఈ పాపాత్ముడికంత అదృష్టంకావాలా!

అనేకాలోచనలో పడుండు జయరాం తనవాని, భార్యను యెప్పుడు కలుసుకుంటానా అనే వేగిరపాటులో పడున్నాడు. రామబ్రహ్మం లక్ష్మయ్యమ్మ నెప్పుడు పెళ్ళాడతామా, నాకోరిక దైవం నెరవేరుస్తాడా అనే ముచ్చటలో పడున్నాడు. ముగ్గురూ సన్నాహంతో స్వయంవర మహోత్సవానికి బయలుదేరారు.



కోణేటివాడ పల్లెటూరే అయినా సుబ్బరాజుగారు జమీందారవడంచేత — ఈ పెళ్ళి నూతనపక్కీలో జరుగుతుండడంచేత — పెద్దపెద్దరాజుల కుటుంబాల్లోంచి చాలామంది రాజపుత్రులొచ్చారు. ఊరంతా మహాజనసమర్దంగావుంది. కాని సుబ్బరాజుగారుమాత్రం తమ్ముడు లేకపోయాడే అనే విచారంతో కృంగిపోతూనే లేని వుత్సాహం తెచ్చిపెట్టుకొని వివాహకార్యక్రమం నడిపిస్తున్నాడు.

లక్ష్మయ్యమ్మ ఆ బ్రాహ్మణబ్బాయి వేళకొస్తాడో, రాడో ఏం చెయ్యనున్నాడో దైవం అని లోలోపల వెయ్యిదేవుళ్ళ కతడి రాకకోరి మొక్కుకుంటోంది.

స్వయంవర మండపం సర్వాలంకారశోభితంగా తయారు చెయ్యబడింది. రాజకుమారులంతా సభ నలంకరించారు. రామ బ్రహ్మం రాజపుత్రవేషంలోనే సభకువచ్చాడు. జయరాం మామూలువేషముతోనేవచ్చి ఓపక్క నిలబడ్డాడు అన్నగారివైపే దృష్టి నిలిపి చూస్తున్నాడు. సుముహూర్తాని కింకా రెండుగంటల టయిముంది

పెళ్ళికూతుర్ని చిన్నయ్యమ్మ సాయంతో స్వయంవర వేదికకు తీసుకొచ్చారు. చిన్నయ్యమ్మ వారివారినందరినీ చూపిస్తూంది. క్రమంగా రామబ్రహ్మం దాదాపుకొచ్చారు వారు. అతడికి ముచ్చెమటలూపోసాయి. చిన్నయమ్మ నలువంకలాచూస్తూ రాజకుమారులందరినీ వేలువేలు నిరూపించి చూపుతోంది. లక్ష్మయ్యమ్మ కీగంటిచూపులతో వలదన్నట్టుగా ముందుకునడుస్తోంది. సభంతా కలయదిరిగారు. వారికొ్కవలసినది కనుపించలేదు.

ఓమారు చూచాయగా శంకాస్పదంగా రామబ్రహ్మం దగ్గఅగామాత్రం అనుమానంతో నిలబడ్డారు. కాని రామబ్రహ్మని కిరుపక్కలా సమానవయోరూపవంతు లిరువురు కూర్చున్నారు. ఖంగారుపడ్డా రీముగ్గురిలో ఎవ్వరాయని చటాలునగదిలోకెళ్ళి పోయారు. సభలో కలకలం పుట్టింది. సుబ్బరాజుగారికూతురున్న గదిలోకెళ్ళి సమాచారం తెలుసుకొని తమబంధువులలోని పెద్దలతో ఆలోచించి అందులో ఒకాయన కేదోచెప్పి సభలోకి పంపారు.

ఆయన సభమధ్యగా నిలబడి, పెండ్లికుమార్తె వరుని వెదుకోక్కవడంలో సంశయాస్పదు రాలుగావుంది. తామెవ్వరూకూడా కన్యాదాతపై కోప్పడింఫవద్దు. ఒక చిన్నవిషయం మనవిచేస్తున్నాను

అంటూ రామబ్రహ్మం దాదాపుగావచ్చి సమానవయోరూప వంతులైన యీముగ్గురిలో ఏఒక్కరిలో• ఆమె వరింపగోరుతున్నది కాన తక్కినవారందరూ ఓపిక్కకు తప్పుకోవాలి. ఆమె యిం దెవ్వరిని వరించాలో తెలియక కొట్టుపాటుపడుతోంది. ఇదివేఱు విధంగా సాధ్యంకాదు. కావున యిచ్చటనున్న పెద్దలతో ఆలోచించి యీముగ్గురకు లాటరీవేయ నిశ్చయించాము. మూడుచీట్లు వ్రాసి ముగ్గురకూ యిస్తాము. మూడుచీట్లలోను పెండ్లికూతురు పేరుంటుంది. ఒకదానిలో "శ్రీ" వుంటుంది. తక్కినరెండింటల్లో సున్నలుంటాయి. శ్రీ వున్నచీటీ వచ్చినవారినే ఆమెవరిస్తుంది—

అని చెప్పటంతోనే తక్కినవారిమొఖాలు తెల్లబడ్డాయి. ఈ ముగ్గురు చాలాఆశతో యెవరికివారే వికసితముఖాలతో నున్నారు. చీట్లువ్రాయబడ్డాయి. అయిదేండ్లు బాలికచే ముగ్గురకూ ఆచీట్ల నిప్పించారు.

అందులో రామబ్రహ్మానికే శ్రీకారమున్నచీటి వచ్చింది. వెంటనే పెళ్ళికుమార్తె అతని మెడలో పూలదండవేసింది. అప్పుడు సభలో నాలుగువైపులనుంచీ—

లాటరీ పెళ్ళాం

అని ప్రతిధ్వనులు వినిపించాయి.

ఆదేసమయంలో జయరాం రామబ్రహ్మందగ్గిరనున్న సుబ్బ రాజుగారి పాదాలమీదవ్రాలి — అన్నగారూ! మిమ్మల్ని అనేక

చిక్కులు పెట్టి తుదకు శుభసమయంలో తమసన్నిధిని జేరాను మీ తమ్ముడు రామచంద్రరాజు. అనడంతోనే సుబ్బరాజుగారు సోదరుణ్ణి బ్రహ్మానందంతో కౌగలించుకున్నారు.

ఆఘట్టాన్ని చూస్తూన్న రామబ్రహ్మం జయరాం నాబుఱ్ఱ బద్దలుకొట్టిన నా పినమామగారేనా అని నిర్ఘాంతపోయి చూస్తున్నాడు.

రామబ్రహ్మం — నన్ను క్షమించుమంటూ రామచంద్రరాజు రామబ్రహ్మం రెండుచేతులూ పట్టుకున్నాడు.

ఆదేసమయంలో మసలక్ష్మయ్యమ్మ లాటరీలో వరించిన రాజకుమారునిచరిత్ర తెలుసుగోవాలని రాజుల్లో పెద్దలంతా కోరారు. అపుడు రామబ్రహ్మం—

అయ్యా! నేను బ్రాహ్మణ్ణని మీ రెవ్వరూ సందేహింపనక్కరలేదు. నేను ప్రసిద్ధమైన క్షత్రియ కుటుంబంలో పుట్టాను. నాకు నాటకాలంటే సరదా. వేషాలువేసి ఖ్యాతిపొందాలని అప్పుడప్పుడు సరదా పడితే మా పెద్దలంతా చీవాట్లు పెట్టేవారు. మాదీ గోదావరిజిల్లాయే మాయింటిపేరు పెనుమచ్చవారు. నాపేరు రాజన్ రాజు. మావారలకి భయపడినా సరదా తీర్చుకోవడానికి బ్రాహ్మణ్ణని, పేరుమార్చి — వేషంమార్చి — ఈవూరి కంపెనీతో వచ్చాను. ఇక్కడ యిట్టిసంఘటన జరిగి తుదకంతా శుభప్రదంగా మారింది. అనేసరికి—

అంతా మహదానందంలో మునిగి మహావైభవంగా పెండ్లి జరిగించారు. రామచంద్రరాజు తన అన్నకూతురికి అల్లుడికి తానార్జించిన 80 వేల రూపాయిలు కట్నంక్రింద చదివించాడు.

ఆనాడే ఒకకలం నారని తెలుసుకున్న మీదట రాములికి చిన్నమ్మనిచ్చి రామచంద్రరాజు వివాహం కానిచ్చాడు. అందరూ లక్ష్మయ్యమ్మను—

లాటరీ పెళ్ళాం

అని చలోక్తిగా ఇప్పటికీ అంటూనే వుంటారు.

చిన్నమ్మ మాత్రం నేను లాటరీ పెళ్ళాన్ని కాను కదా అని చంకలెగరేస్తుంది.

లక్ష్మయ్యమ్మ నాటకంలో స్త్రీవేషం వేసిన గాజుల రాజును పెళ్ళాడిందని—

ఎవరేనా అంటే— పోనిస్తురూ! కోరిన మొగుడు దొరకడము నా అదృష్టం కాదూ— అంటుంది.

సుబ్బరాజుగారూ— సరసయ్యమ్మ కూతురి పట్టుదలకు దైవసంఘటనే కారణమనుకున్నారు.

రామచంద్రరాజు మాత్రం- రామాయణంలో సిడకల వేట్లాటలాగ జరిగిందీ గల్లంతం తామధ్య—అనుకున్నాడు

రాములు జైలులో మగ్గితే మగ్గానుగాని రాజుగారి స్నేహంవల్ల చిలకలాంటి పెళ్ళాం దొరికిందనుకున్నాడు.

రాజన్ రాజు (రామబ్రహ్మం) అదృష్టంఅంటే నాదే బుఱ్రపగిలితే పగిలిందికాని పనసపండునంటి భార్యా దొరికిం దనుకున్నాను—

దీనిని చదివినవారంతా ఏమంటారో???

సమాప్తం.





  

[illegible] శ్రీ చి. [illegible] ప్రెస్, రాజమండ్రి.